రాగం :

తాళం :

రచన : వేములపల్లి శ్రీకృష్ణ

సంగీతం : ఘంటసాల

గానం : ఘంటసాల బృందం

# 7. చేయెత్తి జైకొట్టు తెలుగోడా

ప॥ చేయెత్తి జైకొట్టు తెలుగోడా

గతమెంతొ ఘనకీర్తి కలవాడా

చ॥1 వీర రక్తపు ధార వారపోసిన సీమ

పలనాడు నీదెరా వెలనాడు నీదెరా

బాలచంద్రుడు చూడ ఎవరోయ్

తాండ్ర పాపయ కూడ నీవాడోయ్ ॥చేయెత్తి॥

చ॥2 నాయకీ నాగమ్మ మల్లమాంబా మొల్ల

మగువ మాంచాల నీ తోడబుట్టిన వాళ్లె

వీరవనితల గన్న తల్లేరా

ధీర మాతల జన్మ భూమిరా ॥చేయెత్తి॥

చ॥3 కల్లోల గౌతమీ  వెల్లువల కృష్ణమ్మ

తుంగభద్రా తల్లి పొంగి పారిన చాలు

ధాన్యరాసులె పండు దేశాన

కూడు గుడ్డకు కొదవ లేదోయ్ ॥చేయెత్తి॥

చ॥3 ముక్కోటి బలగమోయ్ ఒక్కటై మనముంటె

యిరుగు పొరుగులోన పూరు పేరుంటాది

తల్లి ఒక్కతె నీకు తెలుగోడా!

సవతి బిడ్డల పోరు మనకేలా? ॥చేయెత్తి॥

చ॥4 పెనుగాలి వీచింది అణగారి పోయింది

నట్టనడి సంద్రాన నావ నిలుచుండాది

చుక్కాని బట్టరా తెలుగోడా!

నావ దరి జేర్చరా మొనగాడా! ॥చేయెత్తి॥